నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 26, మార్చి 2026 పేజీలు:4



# గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వాయర్లను సందర్శించండి

- ప్రజా సంఘాల నేతలు విమలక్క, పృధ్విరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్‌లకు విజ్ఞప్తి
- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 25:

వనపర్తి జిల్లాలోని గొల్లపల్లి, చీర్కపల్లి రిజర్వా యర్లను సందర్శించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ప్రజా సంఘాల నేతలు విమలక్క, పృధ్విరాజ్ యాదవ్, తెలంగాణ విఠల్ లను ఆహ్వానించారు. బుధవారం అఖిలపక్ష ఐక్యవేదిక, రిజర్వాయర్ వ్యతిరేక కమిటీ నేతృత్వంలో వారు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పైన పేర్కొన్న వారిని కలిసి ముంపు బాధితుల సమస్యల తో పాటు వనపర్తి లో నెలకొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు రెండు మూడు రోజుల్లో వనపర్తికి వస్తామని హామీ ఇచ్చి నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ నాయక్, మైబూస్, గోపాల్ రావు, దొడ్డ రాములు, మధుగం రమేష్, సునీల్ కు మార్, మహ మూద్, జమ్మి శేషయ్య, తలారి కురు మయ్య, బొగ్గు వెంకటేష్, బోయ రాములు, జూపల్లి కుమార్‌రావు, దవడ రాజు, దానయ్య, జూపల్లి భా స్కరరావు, గణేష్, బొగ్గు సలేశ్వరం, జెట్టి రాములు, రామచంద్రయ్య, మహేష్, బాలస్వామి పాల్గొన్నారు.



# సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)-మార్చి 25

సమన్వయంతో మునిసిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు కాగా కమిషనర్ వక్కల శ్యాంసుందర్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు. ఆదాయ, వ్యయం వివరాలతో పాటు వివిధ పథకాల ద్వారా ఆదాయాన్ని ఆశిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్లో ఆదాయం రూ.17.84 కోట్లు కాగా వ్యయం రూ.17.83 కోట్లుగా ఆమోదం తెలిపారు. వివిధ పద్దులపై చర్చించి ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు అభిప్రాయ పడ్డారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17.84 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్‌కు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బడ్జెట్‌కు అనుగుణంగా నిధులు సమకూర్చుకొని ప్రజా సంక్షేమ మిగతా 2లో..




# పన్నులు చెల్లించకుంటే.. నల్లా కనెక్షన్ కట్

## మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 25:

వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నులు చెల్లించకుంటే నల్లా కనెక్షన్ తొలగిస్తామని కమిషనర్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. రెండేళ్లకు పైగా బకాయి ఉన్న ఆస్తి పన్ను బకాయి దారులు ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించాలని సూచించారు. గడువులోగా చెల్లించని పక్షంలో నల్లా కనెక్షన్లు నిలిపివేస్తామని చెప్పారు. నివాస గృహ యజమానులతో పాటు వ్యాపార సముదాయాల యజమానులు మిగతా 2లో..





## ఎంఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు

మల్కాజిగిరి, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి25:

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణ రెడ్డి (ఐఏఎస్)ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు కేశపాగ రామచందర్, ఎంఎజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మనోహర్, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పంగ ప్రణయ్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ, జర్నలిస్ట్ సంఘ నాయకుడు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని షెడ్యూల్ కులాలు, అనగారిన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరినట్లు తెలిపారు.



## సమాచార, నేర నియంత్రణలో స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయం

- జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సమాచార సేకరణతో పాటు నేర నియంత్రణలో స్పెషల్ బ్రాంచ్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి కొనియాడారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ అధికారులు, పోలీసు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో స్పెషల్ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తూ క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ అందిస్తున్న సమాచారంతో నేరాలను ముందుగానే అడ్డుకోవడం సాధ్యమవుతుందన్నారు. ఇదే ఉత్సాహంతో మరింత క్రమశిక్షణతో పారదర్శకంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. ఇవే కాకుండా పాస్పోర్ట్ వెరిఫికేషన్ ఉద్యోగ వెరిఫికేషన్ పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ల జారీ ఇతర విభాగాలకు సమన్వయంతో సహకారం అందిస్తోందని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, ఎస్సై రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో మున్సిపాలిటీ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)



కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. ప్రజలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచనలు చేశారు. మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. తమ వార్డు పరిధిలో ఏం జరుగుతుందనే అంశాలను గమనిస్తూ ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సేవిస్తూ ఎవరైనా తారసపడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు,ప్రతి పనిని నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ భాగస్వామ్యం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ సోమ రజిని,కౌన్సిలర్లు భూసాని జయమ్మ, తూర్పాటి రవి,పేర్ల జంపన్న, మాడుగుల భవానీ లత, అల్లం శ్యామల, కిన్నెర సునీత, ముద్దసాని సురేష్, కర్నె నాగరాజు, ధరావత్ పద్మ, బసన బోయిన ఐలమ్మ,చకిలేల అలివేలు,జాటోతు భద్రునాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పన్నులు చెల్లించకుంటే నల్లా కనెక్షన్ కట



(మొదటి పేజీ తరువాయి)

కూడా పనుల చెల్లింపులు సహకరించాలని కోరారు. బుధవారం మునిసిపల్ సిబ్బందితో కలిసి ఆయన పట్టణంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పన్నుల చెల్లింపు తప్పనిసరి అని అన్నారు. కార్యక్రమంలో మేనేజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలి

తొర్రూరు, (నేటి ఫోకస్ న్యూస్ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 25:

సామాజిక సేవ కార్యక్రమాలకు చేయూతనందించాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం అన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన చిరబోయిన ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందడంతో గ్రామ పెద్దలు కిషోర్ రెడ్డి రూ.12 వేలు ఆర్థిక సహాయం, గ్రామ సర్పంచ్ నలుగురు రామలింగం రూ.6వేల విలువగల ఒక క్వింటా బియ్యం, కొంత మంది గ్రామ పెద్దలు రూ.9వేల రూపాయలను కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం మడిపల్లి గ్రామానికి గ్రామ పెద్దలు రామ సహాయం కృష్ణ కిషోర్‌రెడ్డి వారి నానమ్మ తాతయ్య, బాబాయి, తమ్ముడు, రామా సహాయం కంసల్యాదేవి, నారాయణరెడ్డి, అశోక్ రెడ్డి, నితిన్ రెడ్డి జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామన్నారు.పేదలకు అండగా నిలవాలన్నారు.భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పెద్దవంగరలో విషాదం

- చెట్టుపై నుంచి పడిపడి యువకుడికి తీవ్ర గాయాలు

పెద్దవంగర, (నేటి ఫోకస్న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 25

పెద్దవంగరలో గడి సమీపంలో బుధవా రం విషాద ఘటన చోటుచేసుకుంది. మునగాకాయలు కోసేందుకు చెట్టెక్కిన రాము అనే యువకుడు ప్రమాదవశాత్తు జా రి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం ప్రకారం, నిరుపేద కుటుంబానికి చెందిన వితంతువు ఈదునూరి కలమ్మ కుమారుడు రాము జీవనోపాధి కోసం మునగ చెట్టెక్కి కోయలు తెచ్చే ప్రయత్నం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అతను ఒక్కసారిగా జారి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటనను గమనిం చిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. ఘటన స్థలా నికి చేరుకున్న 108 సిబ్బంది ఈ ఎంటి రఘు, పైలట్ రమేష్ గాయపడిన రాముకు ప్రథమ చికిత్స అందించి, వెంటనే వరంగ ల్ MGM ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం రాము పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.